**తపస్య సంవత్సరము** **01.07.2015**

## అనంతమైన వైరాగ్యము - 1

**1. స్వమానము** – నేను బ్రహ్మా బాబా సమానంగా అనంతమైన వైరాగిని.

బ్రహ్మా బాబాకు పాత ప్రపంచ వినాశనము మరియు నూతన సృష్టి యొక్క సాక్షాత్కారము జరిగిన వెంటనే అనంతమైన వైరాగ్యము వచ్చింది. ఈ వైరాగ్యమే వారితో సర్వస్వ త్యాగము చేయించింది. వారిని యోగేశ్వరునిగా మరియు విశ్వేశ్వరునిగా చేసింది.బ్రహ్మా బాబా వైరాగ్యము అంతిమం వరకు అఖండంగా ఉంది. అలా ఫాలో ఫాదర్.

**2. యోగాభ్యాసం** –

1. **స్వయంతో మాట్లాడుకోండి మరియు తమ అంతిమ యాత్రను చూసుకోండి** – నేను శరీరాన్ని విడిచిపెట్టేసాను... పాత శరీరంతో పాటు నా బంధు మిత్రులందరినీ విడిచి పెట్టాను... ఎవ్వరూ నా వారు కాదు... వ్యక్తులు, వస్తువులు ఏవీ లేవు... ఎవరినైతే జీవితాంతము నావారని అనుకున్నానో, వాస్తవానికి వారెవ్వరూ నావారు కారు... ఏ వస్తువులను పొందడానికి నేను జీవితాంతము కష్టపడ్డానో, అవేవీ ఇప్పుడు నాతో రావడం లేదు... ఇప్పుడు నా కళ్ళు తెరుచుకున్నాయి... నేనిప్పుడు సత్యాసత్యాలను తెలుసుకున్నాను... బ్రతికుండగా నేను ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుని ఉంటే ఎంత బాగుండు...!!
2. **మహా వినాశన భయంకర దృశ్యము** – నలువైపుల హాహాకారాలు, హింస, అత్యాచారాలు... రక్తపుటేర్లు ప్రవహిస్తున్నాయి. పంచ భూతాలు, పంచ వికారాలు ఫుల్ ఫోర్స్‌తో ఆక్రమణ చేస్తున్నాయి... నేను సాక్షిగా అన్ని దృశ్యాలను చూస్తున్నాను. విశ్వ కళ్యాణకారి అయిన బాబాతో కలిసి అందరికీ గతి – సద్గతి వరదానాన్ని ఇస్తున్నాను.
3. **అంతిమ దృశ్యాన్ని ఇమర్జ్ చేసుకోండి** – అందరూ చనిపోయి ఉన్నారు.జ్యోతిబిందు ఆత్మలు తిరిగి ఇంటి వైపుకు వెళ్తున్నాయి... నేను కూడా నా స్థూల కళేబరాన్ని విడిచి బాబాతో కలిసి పరంధామానికి వెళ్తున్నాను...

**3. ధారణ - అనంతమైన వైరాగ్య వృత్తి**

– 'ఎప్పటివరకైతే అనంతమైన వైరాగ్య వృత్తి ఇమర్జ్ అవ్వదో, అప్పటివరకు ముక్తిధామ ద్వారాలు తెరుచుకోవు.'

– ఎప్పటివరకైతే నిమిత్త ఆత్మలైన మీలో అనంతమైన వైరాగ్య వృత్తి రాదో, అప్పటివరకు ఇతర ఆత్మలలో కూడా రాదు. వైరాగ్య వృత్తిలేనంత వరకు బాబా పరిచయము అందరికీ లభించదు.' – శివ భగవానువాచ

**4. చింతన -**

– పాత దేహము, పాత ప్రపంచము మరియు పాత సంస్కారాలపై వైరాగ్యము కలిగే విధంగా 10 పాయింట్లు వ్రాయండి.

**5. తపస్వీల కొరకు** – ప్రియమైన తపస్వీకుల్లారా! 'ఇప్పుడు మనం అన్నిటినీ విడిచి తిరిగి ఇంటికి వెళ్ళాలి' – ఈ స్మృతి జీవితంలో వైరాగ్యాన్ని తీసుకువస్తుంది. వైరాగ్యము అంటే ముభావంగా, మనసులో ఖాళీతనంతో ఉండటమని అర్థం కాదిక్కడ. పదార్థాలను ఉపయోగిస్తూ కూడా వాటి నుండి ఉపరామంగా ఉండే స్థితి అంటే ఏ వస్తువు కూడా మనకు బంధనం కాకుడదు – ఇది వైరాగ్యము. మనం మన జీవితంలో వైరాగ్య భావనలు నింపుకున్నప్పుడు వ్యర్థం సమాప్తమవుతుంది, మనం బాబా సమానంగా ఫరిశ్తాగా అవ్వగలము.